క్లుప్తంగా

ఏయూలో నేషనల్ టెక్నాలజీ డే



విజేతలకు సర్టిఫికెట్స్‌ను అందజేస్తున్న ఎల్లారెడ్డి

రాజంపేట : ఏయూ (అన్నమాచార్య యూనవర్సిటీ)లో శుక్రవారం ఆధునిక సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన విజయాలు సాధించిన నేపథ్యంలో నేషనల్ టెక్నాలజీ డేను టచ్‌స్టోన్ విభాగంలో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తృత్వ పోటీలను నిర్వహించారు. సుజిత, స్వాతి, శ్రీనిధి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఏఐటీఎస్ ఈడీ చొప్పా అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ సృజనాత్మకతను వెలికితీసేందుకు వక్తృత్వ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అభివృద్ధి కోసం అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలను కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో డా.బాలనాగేంద్ర ప్రసాద్, టచ్‌స్టోన్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయంలో విశేష పూజలు



చందన అలంకరణలో వీరభద్రస్వామి

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి త్రేతాయుగాది సందర్భంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా చందనంతో (చందనాలంకరణలో) అలంకరించారు. అలాగే భద్రకాళీ అమ్మవారికి రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారికి మహిళా భక్తులు నిమ్మకాయలపై ఒత్తులు వెలిగించి హారతులు పట్టారు. అలాగే ఆలయంలో వెలసిన శ్రీ బసవేశ్వరుడికి బసవజయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తుల దర్శన ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో నషాన్



నషాన్ ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

కడప కల్చరల్ : కడప నగరం రహమతుల్లావీధిలోగల చారిత్రాత్మక చాంద్ ఫిరా గుంబద్ దర్గా నషాన్ ఉత్సవాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా ముతవల్లి అమీరున్నిసా ఇంటి నుండి గంధాన్ని ఫకీర్ల మేళ తాళాలతో దర్గా వద్దకు తీసుకువచ్చి ఫాతేహ చేసి గురువుల మజార్‌పై గంధాన్ని సమర్పించారు. అలాగే దర్గా ఆవరణంలో ఉన్న జెండా దగ్గర నషాన్ ఉత్సవం నిర్వహించారు.

శిక్షణా శిబిరాలతో బాలల్లో మానసిక వికాసం



సర్టిఫికెట్ అందజేస్తున్న డీఈఓ అనూరాధ

కడప కల్చరల్ : శిక్షణా శిబిరాలతో విద్యార్థుల్లో మానసిక వికాసం జరిగే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖాధికారి అనూరాధ అన్నారు. కడప బాలోత్సవం ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ (మెయిన్) హైస్కూలులో నిర్వహించిన చిత్రలేఖనం, అభ్యుదయ గీతాల శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలల్లోని ఆసక్తులను గుర్తించి తగిన శిక్షణను ఇస్తే కొత్త శక్తిని పుంజుకుని విద్యల్లో రాణిస్తారని, బహుముఖ ప్రజ్ఞ చూపగలరన్నారు. డాక్టర్ ఓబుల్‌రెడ్డి పిల్లలు సెల్ ఫోన్‌కు, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బాలోత్సవం ప్రతినిధులు నాగమునిరెడ్డి, జి.గోపాల్, రాజశేఖర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

వైవీయూలో సీసీ కెమెరాలతో నిఘా పెంపు

వైవీయూ: యోగి వేమన విశ్వవిద్యాలయంలో సీసీ కెమెరాల నిఘా పెంచారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అన్ని విభాగాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, విశ్వవిద్యాలయాన్ని పూర్తిస్థాయిలో సీసీ కెమెరాల పరిధిలోకి వచ్చేలా ఐటీ సెల్ సంచాలకులు ప్రొఫెసర్ టి. శివ ప్రతాప్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ప్రధాన ద్వారం వద్ద జరుగుతున్న పనులను శుక్రవారం వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ పరిశీలించారు.

అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా

- సార్వత్రిక ఎన్నికల్లో విజయం వైఎస్ జగన్‌దే
- కూటమి పార్టీలవి బూటకపు హామీలు
- ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలతో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : సింహం సింగిల్‌గానే వస్తుందని, జగన్‌ను ఎదుర్కొనడానికి ఎన్ని పార్టీలు, ఎన్ని జెండాలు జతకట్టినా, పొత్తులు పెట్టుకుని వచ్చినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగానే ఎన్నికల్లో పోటీకి దిగి ఘన విజయం సాధిస్తారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు పట్టణంలోని అంబేడ్కర్ నగర్, రంగనాయకులపేట, పగడాలపల్లి, గుండాలపల్లి, అనంతరాజుపేటలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో రోడ్లపై ప్రార్థనలు చేసుకుంటుండటాన్ని గుర్తించి వారికి ఈద్గా మైదానం ఏర్పాటు చేశామని తెలియజేశారు. పార్టీలు, కులాలు, మతాలు, వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి మేలు చేయాలని సీఎం జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. ఆయనకు మద్దతు తెలపాల్సిన సమయం ఆసన్నమైందని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కోరారు. పార్టీలోని వారంతా విభేదాలు వీడి ప్రతి ఇంట్లోని పథకాల లబ్ధిదారులతో ఫ్యాన్ గుర్తుకు ఓటేయించాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి టీడీపీ వారికే ప్రభుత్వ పథకాలను చంద్రబాబు అందించిన విషయంపై అవగాహన కల్పించాలన్నారు. ఐదేళ్లగా అర్హులందరికీ సీఎం జగనన్న కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందించారని తెలిపారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశామన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమం అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.1600 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. మీకు మేలు జరిగితేనే తనకు ఓటు వేయండని జగనన్న అంటున్నారని, టీడీపీ నేతలకు అలా అడిగే ధైర్యం ఉందా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయించేవారని, కనీసం పింఛన్ మంజూరు చేయాలన్నా పచ్చ కండువాలు కప్పుకోవాల్సిన దౌర్భాగ్య స్థితి ఉండేదని ఆరోపించారు. జగనన్న ప్రభుత్వంలో దళారుల ప్రమేయం లేకుండా పింఛన్లు, సంక్షేమ పథకాలు మంజూరు చేశారని, వలంటీర్ల ద్వారా పింఛన్లు తమ ఇంటివద్దనే అందించారన్నారు. జనసేన, బీజేపీతో కూటమి ఏర్పాటు చేసిన చంద్రబాబు ఏదో ఒక రకంగా అధికారంలోకి రావాలని, తప్పుడు మేనిఫెస్టోతో ప్రచారానికి దిగారన్నారు. కూటమి పార్టీలవి బూటకపు హామీలని ఈ సందర్భంగా తెలియజేశారు. వచ్చే ఐదేళ్ల కాలంలో జగనన్న అమలుపరిచిన పథకాలతోపాటు ఇంకా మెరుగైన సేవలు కావాలంటే తిరిగి జగనన్నను మరోసారి సీఎం చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమాలల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, పంజం సందీప్‌రెడ్డి, కొరెడ్డి సిద్దయ్య, సీహెచ్ రమేష్, తోట శివసాయి, మందల నాగేంద్ర, రత్తయ్య, వైఎస్ కరీముల్లా, సింగమాల రాజగోపాల్, ఇరుగూరి సుబ్బన్న, శారదమ్మ, రామక్రిష్ణ, చదర్ల వెంకటరమణ, జనార్దన్‌రాజు, బండారు మల్లి పాల్గొన్నారు.



అవ్వా ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని కోరుతున్న దృశ్యం



మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వవిప్

సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వండి



కడపాయపల్లెలో ప్రచారాన్ని నిర్వహిస్తున్న శివరామిరెడ్డి, కార్యకర్తలు

సిద్దవటం : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు మద్దతివ్వాలని వైఎస్ఆర్‌సీపీ నాయకుడు మాధు శివరామిరెడ్డి తెలిపారు. మండలంలోని కడపాయపల్లి గ్రామ పంచాయతీలో మంగనవాండ్లపల్లె గ్రామాల్లో శుక్రవారం బ్యాలెట్ నమూనా పత్రాలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పాను కొనసాగాలంటే రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి, ఎంపీ అభ్యర్థి పి.వి.మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరామన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి ఎన్ని అబద్ధాలైనా చెబుతారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. పొరపాటున చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోతాయని, రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా అవుతుందని ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు యానాదిరెడ్డి, రమణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హరీష్ కుటుంబానికి పరామర్శ



హరీష్ కుటుంబీకులను పరామర్శిస్తున్న ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి

రాజంపేట రూరల్ : ప్రమాదవశాత్తు మృతి చెందిన విద్యుత్ కార్మికుడు ఏనుగుల హరీష్‌బాబు(30) కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆకేపాటి అనిల్‌కుమార్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం అనంతరం మృతి చెందిన హరీష్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని పోస్టుమార్టం రూమ్‌కు తరలించారు. అక్కడికి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి అనిల్‌కుమార్‌రెడ్డి చేరుకొని పరామర్శించారు. హరీష్ కుటుంబీకులకు ఆయన తనవంతు ఆర్థిక సహాయం అందజేశారు. అనిల్‌కుమార్‌రెడ్డి వెంట కౌన్సిలర్ పెనిగలపాటి పెంచలయ్యనాయుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పోలీ మురళీరెడ్డి, నాయకులు దాసరి పెంచలయ్య, సుధీర్, అశోక్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌కు కన్నీటి వీడ్కోలు

ప్రమాదవశాత్తు మృతి చెందిన ఏనుగుల హరీష్‌కుమార్‌ది పట్టణంలోని నూనివావారిపల్లి. ఇతని సతీమణి హరిత వలంటీర్‌గా విధులు నిర్వహిస్తోంది. ఇతనికి ఆరు సంవత్సరాల కొడుకు, నాలుగు సంవత్సరాల కుమార్తె, మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని హరీష్ తల్లిదండ్రులు ఏనుగుల సుబ్రమణ్యం, పార్వతమ్మ వేడుకుంటున్నారు. పోస్టుమార్టం అనంతరం హరీష్‌కు కన్నీటితో దహన సంస్కారాలు నిర్వహించారు. కడసారి చూపుకోసం అధిక సంఖ్యలో మహిళలు, విద్యుత్ కార్మికులు, స్నేహితులు తరలివచ్చారు. హరీష్ భార్య, తల్లి, బంధువులతో పాటు చిన్నారులు కన్నీటి పర్యంతం అవ్వడంతో అక్కడి వాతావరణం అందరినీ కలచివేసింది.

తలలు పట్టుకుంటున్న తమ్ముళ్లు!

- పార్టీలో లుకలుకలతో కేడర్‌లో డీలా
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి సహకరించని బత్యాల
- జగన్ సభతో వైఎస్సార్‌సీపీలో నూతనోత్తేజం
- ఘోర ఓటమి తప్పదన్న భావనలో కూటమి పార్టీల నేతలు



రాజంపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం

రాజంపేట : సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేటలో టీడీపీ దాదాపు చేతులెత్తేసినట్లుగా ఆ పార్టీ వర్గాల నుంచి భావనలు పుట్టుకొస్తున్నాయి. కొత్త, పాత నేతల మధ్య వైరుధ్యాలు కనిపిస్తున్నాయి. ఇది ఎన్నికల్లో ఎక్కడ ప్రభావం చూపుతుందోనని పచ్చ, కాషాయ సీనియర్ నేతలు ఆందోళన చెందుతుందన్నారు. అగ్రనేతలు చర్చిస్తున్నా, ఇక రెండు రోజులు సెట్ అయ్యేదిలేదన్న భావన మొఖం చాటేస్తున్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులు సైలెంట్ అయ్యారు. సోమవారం పోలింగ్ ఉన్న క్రమంలో చేసేదేమీ లేదనే భావనలో మదనపడుతున్నారు.

భగ్గుమంటున్న బత్యాల వర్గం..

తమ నేతను కాదని, రాయచోటికి చెందిన సుగవాసి బాలసుబ్రమణ్యంను తీసుకొచ్చి చంద్రబాబు ఎన్నికల బరిలోకి దించడంతో బత్యాల వర్గం భగ్గుమంటోంది. గత ఐదు సంవత్సరాలుగా పచ్చ పార్టీ క్యాడర్‌కు అండగా నిలిచి, పార్టీని బలోపేతం చేసుకొని ఇక పోటీకి రెడీ అనగానే, అకస్మాత్తుగా రాజంపేటలో సుగవాసి బాలసుబ్రమణ్యం ఊడిపడ్డారు. దీంతో బత్యాల దిక్కుతోచక ఏమీ చెప్పలేక ఎన్నికలకు దూరంగా ఉంటున్నారు. దీంతో జనసేన, టీడీపీకి అనుకూలంగా ఉన్న బలిజ సామాజికవర్గానికి చెందిన వారు వైఎస్సార్‌సీపీలోకి చేరిపోతున్నారు.

లుకలుకలతో కకావికలం

రాజంపేట టీడీపీలో లుకలుకలతో తమ్ముళ్లు కకావికలమవుతున్నారు. టీడీపీ సీనియర్ నాయకుల్లో ఓటమి భయం పట్టుకుంది. తాము ఎలక్షన్ చేయమని, మీరే ఏజెంట్లు పెట్టుకోండి సీనియర్లు సుగవాసికి గట్టిగా చెప్పి కార్యాలయం నుంచి వెనుదిరిగారు. మరికొంతమంది అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

కృంగిపోతున్న కూటమి నేతలు..

రాజంపేటలో కూటమి నేతలు కృంగిపోతున్నారు. మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపినప్పటి నుంచి అతనికి కూటమిలోని పార్టీల నుంచి అనుకూలత లభించలేదు. అతనిది ఒంటరిపోరే. కనీసం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో ఏజెంటు లేకపోవడంపై కాషాయనేతలు భగ్గుమంటున్నారు. అసమ్మతివాదులు విమర్శలతో కాలయాపన చేసుకుంటున్నారు. పరిశీలకులు, జోన్ ఇన్‌చార్జిలు పత్తాలేకుండాపోయారు. టీడీపీ అభ్యర్థి సుగవాసి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. రెండు రోజుల్లో చేసేదేముంది అన్న రీతిలో కొనసాగుతున్నారు. సుగవాసి తీరుపై అధిష్టానం కూడా గుర్రుమంటోంది. ఎన్నికల వ్యయం విషయంలో చేతులెత్తేసినట్లుగా కనిపిస్తోంది.

టీడీపీలో డీలాపడేలా చేసిన జగనన్న సభ

రాజంపేటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సభ వేలాది మందితో పోటెత్తిపోయిన క్రమంలో టీడీపీని మరింత డీలాపడేలా చేసింది. సభతో నియోకవర్గంలోని వైఎస్సార్‌సీపీ కేడర్‌లో మైలేజీ తారాస్థాయికి చేరుకుంది. దీంతో ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డిలు భారీ మెజార్టీతోనే గెలుస్తారన్న ధీమా టీడీపీ వర్గాల్లో నుంచే పుట్టుకొస్తోంది. రాజంపేట జగన్ చరిష్మా ఈ ఎన్నికల్లో రఫ్ ఆడించేలా ఉందని టీడీపీ నేతలు చెవ్వులు కొరుక్కుంటున్నారు. వైఎస్సార్‌సీపీలో నూతనోత్సాహం, టీడీపీలో నైరాశ్యం కనిపిస్తోంది.

అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేయండి



పథకాలను తెలియజేస్తూ ఓటును అభ్యర్థిస్తున్న సాయికిషోర్‌రెడ్డి

- కూటమి గెలిస్తే రాష్ట్రంలో కరువు కాటకాలే
- ఎన్నికల ప్రచారంలో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి

ఓబులవారిపల్లె : అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుకు వేసి, వేయించి రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులను, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీఎండీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం కొర్లకుంట పంచాయతీలో ఆయన నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ని గెలిపించాలన్నారు. పొరపాటున చంద్రబాబు నాయుడు చేతిలోకి రాష్ట్రం వెళ్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని, కరువు కాటకాలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కావున వాస్తవాలు గుర్తించి మీకు ప్రభుత్వం ద్వారా మంచి జరిగి ఉంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సావిత్రి, ఎంపీటీసీ రోహిణీ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ ముక్కా రూపేష్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనాయకులు తుంగ గంగాధర్ రెడ్డి, వత్తలూరు యోగానందరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ముక్కా వెంకటసుబ్బారెడ్డి, మారే సుకుమార్, నాగిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మౌలా సాహెబ్, సయ్యద్ బాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టోపై విశ్వాసం లేదు



జ్యోతి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో లక్ష్మిరెడ్డి, శివకుమార్‌రెడ్డిలు

సిద్దవటం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేసి మేనిఫెస్టోపై ప్రజలకు ఏమాత్రం విశ్వాసం లేదని వైఎస్ఆర్‌సీపీ నాయకుడు జ్యోతి లక్ష్మిరెడ్డి, శివకుమార్‌రెడ్డిలు అన్నారు. సిద్దవటం మండలంలోని జ్యోతి గ్రామ పంచాయతీలో శుక్రవారం వారు పార్టీ కార్యకర్తలతో గడప గడపకు తిరుగుతూ డమ్మీ ఈవీఎంల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ, ఓటును ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డికి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2014లో మాదిరిగానే సాధ్యం కాని హామీలను మేనిఫెస్టోలో పెట్టారన్నారు. బాబు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు జగన్ వైపే ఉన్నారని ఆయన్ను మరోసారి ప్రజలు ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటారని వారన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



పెనగలూరు మండలంలో ప్రచారం చేస్తున్న కొండూరు అజయ్‌రెడ్డి, నాయకులు



పుల్లంపేట: ఫ్యానుగుర్తుకు ఓటును అభ్యర్థిస్తున్న కొల్లం గంగిరెడ్డి

పెనగలూరు (ఓబులవారిపల్లె) : ఈటమాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పంచాయతీలోని తూర్పుపల్లి, ఈటమాపురం, నాయుడువారిపల్లి, మూగవారిపల్లి, గ్రామాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో అజయ్ రెడ్డికి పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను గతంలో కంటే ఎక్కువగా అందించడం జరుగుతుందన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతంలో మహిళలు చూపిస్తున్న ఆదరణ చూస్తుంటే జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలుస్తుందన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయితే వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా లబ్ధిదారులకు ఇంటివద్దకే వచ్చి అందిస్తారన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలన్నీ పునరావృతం అవుతాయన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఫ్యాన్ గుర్తుపై ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులకు, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉదయగిరి సుబ్బరాయుడు, శంకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కువైట్ వైఎస్సార్సీపీ కన్వీనర్ బాలిరెడ్డి, గల్ఫ్ కో-కన్వీనర్ నాగరాజు, నరసారెడ్డి, కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, కోడూరు మల్లి, సుధాకర్ రెడ్డి, యానాది రెడ్డి, ఈశ్వరయ్య, ముదిరాజ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఈశ్వరయ్య, గుండాల్ రెడ్డి, పెనగలూరు వైస్ ఎంపీపీ చిన్న వెంగల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ కన్వీనర్ కేతా చక్రపాణి, ఆంజనేయులు రెడ్డి, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

పుల్లంపేట : పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని రైల్వేకోడూరు సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం అనంతసముద్రం పంచాయతీలోని పుత్తనవారిపల్లి, సిద్దావాండ్లపల్లి, పుల్లారెడ్డిపల్లి, పాపక్కగారిపల్లి, బోటుమీదపల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు అబద్ధపు హామీలను నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ముద్దా రామసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, జెడ్పీటీసీ గీతా రామనాథం, సయ్యద్ ముక్రమ్, ఎం.శంకర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ జి.నరసింహారెడ్డి, నాయకులు

నందలూరు(రాజంపేట): మే 13వ తేదీన(సోమవారం) జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నల్లతిమ్మయ్యగారిపల్లి సర్పంచ్ గీతాల నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లతిమ్మయ్యగారిపల్లి గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించి అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి, వేయించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మనం వేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని, భరోసా కల్పించేలా ఉండాలన్నారు. అలాంటి భరోసా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ప్రజలకు కల్గిందని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన నవరత్న పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాయని అన్నారు. అభివృద్ధి పనులు సాగేందుకు మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గడికోట వెంకటసుబ్బారెడ్డి, నాయకులు దాదిరెడ్డి నరసారెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎన్నికల విధులకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

పీలేరురూరల్ : ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులకు సౌలభ్యంగా పీలేరు డిపో నుంచి రైల్వేకోడూరు, పలమనేరు, కుప్పంకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డీఎం బి.కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 4.30 గంటలకు పీలేరు నుంచి బస్సులు బయలుదేరి వెళుతాయన్నారు. ఉద్యోగులు ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకుని సర్వీసు నెంబర్లు రైల్వేకోడూరుకు 97867, పలమనేరుకు 978677, కుప్పంకు 96859పై టిక్కెట్లు పొందాలని కోరారు.

పీవీరావు ఆశయాలు కొనసాగిద్దాం

పీలేరు : మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పి.వి.రావు ఆశయాలను కొనసాగిద్దామని మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.ధరణికుమార్ అన్నారు. శుక్రవారం పీలేరులో పి.వి.రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల అభ్యున్నతికి పి.వి.రావు విశేష కృషి చేశారు. నిరంతరం అంబేడ్కరిజాన్ని నిలబెట్టడానికి పరితపించిన గొప్ప యోధుడని, కులాల మధ్య అంతరాలను పారద్రోలడానికి ఐఏఎస్ ఉద్యోగాన్ని వదులుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు గట్టప్ప, ప్రభుతేజ, ఆనంద, నాగేంద్ర, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



శాంతి భద్రతలపై అవగాహన కల్పిస్తున్న సీఐ మోహన్‌రెడ్డి

పీలేరు రూరల్ : ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సీఐ మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పీలేరు, రేగళ్లు, దొడ్డిపల్లె, బాలంవారిపల్లె, తలపుల, మేళ్లచెరువు, గూడరేవుపల్లెలో శాంతిభద్రతలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఎన్నికల నియమాలు ఉల్లంఘించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మండల పూజలు



మండల పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు నాగఫణి కిషోర్ శర్మ

గాలివీడు : స్థానిక బ్రాహ్మణవీధి వేంకటేశ్వర స్వామి ఆలయంలో వేదపండితులు నాగఫణి కిషోర్‌శర్మ ఆధ్వర్యంలో మండల పూజలు నిర్వహించారు. మార్చి 19, 20 తేదీలలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట జరిగి శుక్రవారంతో 48 రోజులు పూర్తి చేసుకుంది. అందులో భాగంగా శ్రీ గోదాదేవి మహాలక్ష్మి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మూలవీరాట్ మూర్తులకు పూజ, విశేష హోమాలు నిర్వహించారు. భక్తులకు కమిటీ సభ్యులు అన్నప్రసాదాలను అందజేశారు.

శక్తి స్వధార్ షెడ్ హోం తనిఖీ



నిర్వాహకులతో మాట్లాడుతున్న జిల్లా సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబాఫకృద్దీన్

రాయచోటి టౌన్ : ఉమ్మడి కడప జిల్లాలోని రాయచోటి, మైదుకూరులో ఉన్న శక్తి స్వధార్ షెడ్‌హోంను జిల్లా సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్ శుక్రవారం తనిఖీ చేసి అక్కడ జీవనం సాగించే వారి జీవన స్థితిగతులపై ఆరా తీశారు. వారికి అందిస్తున్న ఆహారం, మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులు అందిస్తున్న మౌలిక వసతులు, ఆహారంలో ఎవైనా తేడాలు ఉన్నా సక్రమంగా అందివ్వకపోయినా తనతో చెప్పవచ్చునన్నారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ రిజిష్టర్ తప్పకుండా నిర్వహించాలన్నారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. షెల్టర్‌లో ఉన్న వారు 15100 అనే టోల్ ఫ్రీ నంబర్ ఫోన్ చేసి ఏవైనా సమస్యలు ఉంటే ఎలాంటి భయం లేకుండా చెప్పాలని తెలిపారు.

నేడు పీటీఎం నుంచి ర్యాలీ

పెద్దతిప్పసముద్రం : నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి ర్యాలీ ప్రారంభమై మద్దయ్యగారిపల్లి, ములకలచెరువు, తంబళ్లపల్లి, అంగళ్లు మీదుగా బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ నుంచి బీసీ కాలనీ వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు, నామినేటెడ్ పదవులు కలిగిన నాయకులందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు.

మరింత అభివృద్ధి చేసి చూపిస్తా..

- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి
- శ్రీకాంత్‌రెడ్డికి మద్దతు తెలిపిన మైనార్టీలు



ప్రార్థనల అనంతరం ముస్లింలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్ : ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతునిచ్చి గెలిపించి మరో అవకాశం ఇస్తే అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిని మరింతగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని బంగ్లా, ఠాణా సమీపంలోని మసీదులలో ముస్లిం సోదరులతో కలసి ఆయన ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాలంటే మరోమారు జగన్‌ను సీఎంను చేయాలంటూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా మైనార్టీలు మాట్లాడుతూ తామంతా వైఎస్‌ఆర్‌సీపీ వెంటనే ఉంటామన్నారు. నాడు స్వర్గీయ వైఎస్‌ఆర్ మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్‌ను కల్పించారన్నారు. నేడు సీఎం జగన్ మైనార్టీల అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఊహించని విధంగా మైనార్టీలకు పదవులు కల్పించారన్నారు. పట్టణానికి చెందిన సాధారణ మహిళ జకియాఖానంను ఎంఎల్‌సీగా చేసి శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌ను చేయడం జరిగిందన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా చేసి పట్టణ రూపురేఖలు మార్చడంలో మీ కృషి అభినందనీయమంటూ శ్రీకాంత్‌రెడ్డిని వారు ప్రశంసించారు. హిందూ ముస్లింల ఐక్యతకు కృషిచేసి పట్టణంలో రౌడీయిజం, భూసెటిల్‌మెంట్లు, అవినీతి, ఆక్రమాలు జరగనివ్వకుండా ప్రశాంతతను నెలకొల్పడంలో మీ కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, మైనార్టీనేతలు హబీబుల్లాఖాన్, మహమ్మద్‌ఖాన్, గౌస్‌ఖాన్, ఫయాజ్ అహమ్మద్, రిజ్వాన్, సాదక్‌అలీ, అన్నా సలీం, రియాజ్ అహమ్మద్, రియాజ్‌రహిమాన్, నవరంగ్ నిస్సార్, జాఫర్ అలీఖాన్, జాకీర్, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయంలో విశేష పూజలు



చందన అలంకరణలో శ్రీ వీరభద్రస్వామి



ప్రత్యేక అలంకరణలో శ్రీ భద్రకాళీ అమ్మవారు



అమ్మవారికి రాహుకాల పూజలు చేస్తున్న భక్తులు

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి త్రేతాయుగాది సందర్భంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా చందనంతో (చందనాలంకరణలో) అలంకరించారు. అలాగే భద్రకాళీ అమ్మవారికి రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారికి మహిళా భక్తులు నిమ్మకాయలపై ఒత్తులు వెలిగించి హారతులు పట్టారు. అలాగే ఆలయంలో వెలసిన శ్రీ బసవేశ్వరుడికి బసవజయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తుల దర్శన ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

తంబళ్లపల్లె: స్థానిక వెంకటసుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో 2024–25 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసై, ఇంటర్మీడియట్ పాస్/ఫెయిల్ అయిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫిట్టర్–40 సీట్లు, ఎలక్ట్రీషియన్–40, సివిల్ ట్రేడ్–24 సీట్లు ఉన్నాయన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకుని, జూన్ 10వతేదీలోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఐటీఐ కార్యాలయంలో అధికారులతో వెరిఫికేషన్ చే యించుకోవాలని సూచించారు.

ఊరెళ్లాలి.. ఓటెయ్యాలి..!

- ఓటు కోసం పల్లెబాట పట్టిన పట్టణ వాసులు
- ఎన్నికలతోపాటు వరుస సెలవులు రావడంతో సొంత గ్రామాలకు పయనం
- బస్సులు, రైళ్లలో పెరిగిన రద్దీ



హైదరాబాద్ బస్టాండ్‌లో గ్రామాలకు వెళ్లేందుకు వేచి ఉన్న ప్రయాణికులు

రాయచోటి: సార్వత్రిక ఎన్నికల పుణ్యమా అంటూ పల్లెలు బంధుమిత్రులతో మరో మారు కళకళలాడుతున్నాయి. పండుగలు, పబ్బాలకు కలుసుకునే బంధువులు, మిత్రులు ఈసారి ఎన్నికల్లో ఓటు వేసేందుకు కలిసి రానున్నారు. దీంతో నిత్యం బిజీ బిజీగా పట్టణంలో గడిపే వారు ఓటు కోసం పల్లెబాట పడుతున్నారు.

- విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం సొంత ఊరిని వదిలి హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, విజయవాడ, చెన్నై వంటి ప్రాంతాలకు వలసలు వెళ్లిన వారు ఓటు కోసం సొంతూరి బాట పడుతున్నారు. సాధారణంగా ఏటా సంక్రాంతి పండుగకు కుటుంబ సమేతంగా పల్లె బాట పట్టడం సహజం. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఓటు వేయడంతోపాటు పల్లెల్లోని అయిన వాళ్లను ఓసారి చూసినట్లు ఉంటుందని సొంత ఊరికి చేరుకుంటున్నారు. రెండో శనివారం, ఆదివారం, సోమవారం ఎన్నికల రోజు కలిసి రావడంతో పొరుగు రాష్ట్రాలు, ప్రాంతాలలో ఉంటున్న వారికి వెసులుబాటు లభించినట్లయింది. గత రెండు నెలలుగా పల్లె, పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల హడావుడి నెలకొనగా ఓటు వేసేందుకు వచ్చేవారితో పల్లె, పట్టణాల్లో మరింత సందడి నెలకొంటోంది. ఓటు కోసం వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. నెలల తర్వాత నగరవాసుల రాకతో పల్లె ప్రాంతాలు కళకళలాడుతున్నాయి.
- రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల పోరు చివరి దశకు చేరుకుంది. మరో రెండు రోజుల్లో పోలింగ్ జరగనుంది. వైఎస్సార్‌సీపీ, టీడీపీ కూటమి మధ్య రసవత్తర పోరు సాగుతోంది. దీంతో ప్రతి ఓటు కీలకంగా మారింది. ఇప్పటికే హోం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తికాగా ఈనెల 13న అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట పార్లమెంటు, ఆరు అసెంబ్లీ స్థానాలైన రాయచోటి, రాజంపేట, మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, రైల్వే కోడూరు నియోజకవర్గాలలో పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, చెన్నై, తిరుపతి తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. పోలింగ్ తేదీ మూడు రోజుల ముందు నుంచే ఆయా ప్రాంతాల నుంచి ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు అదనంగా నడుపుతున్నారు. రైళ్లలో కూడా ప్రయాణికుల సందడి అధికంగా ఉంది. గురువారం నుంచి బస్సుల్లో ప్రయాణికుల రద్దీ మొదలైనట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

కీలకంగా మారిన కింగ్ మేకర్స్

తమ అభిమాన పార్టీలు, నాయకులను గెలిపించుకునేందుకు ఆయా పార్టీలకు చెందిన కీలక నేతలు వారి అడుపాజ్ఞలలో పనిచేసే కింగ్ మేకర్స్ ఈ ఎన్నికల్లో కీలకంగా పనిచేస్తున్నారు. వీరిలో ఎన్‌ఆర్‌ఐలు కూడా కీలకపాత్ర పోషిస్తున్నారు. రెండు నెలలుగా నియోజకవర్గంలో తమకున్న పరిచయాలను, పలుకుబడిని వినియోగించి తమ పార్టీని గెలిపించేందుకు శాయశక్తులా ప్రయత్నాలు చేస్తున్నారు.

బెంగళూరు రూ.3 వేలు, హైదరాబాద్ రూ.5 వేలు

ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు వారి అనుకూలమైన ఓటర్లను వివిధ ప్రాంతాల నుంచి రప్పించేందుకు ప్యాకేజీల రూపంలో ఎర వేస్తున్నారు. దూర ప్రాంతాలలో ఉన్న వారి కోసం వారి ఫోన్ నంబర్లను సేకరించి అనునిత్యం సంప్రదిస్తూ ఓటు వేసేందుకు గ్రామాలకు రావాలని కోరుతున్నారు. ఇందుకోసం ఓటు వేయడానికి వస్తే పార్టీల నేతలు బెంగళూరులో ఉన్న వారికి రూ.3 వేలు, హైదరాబాద్, విజయవాడ నుంచి వచ్చేవారికి 5 వేల రూపాయల వంతున ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. సమీప ప్రాంతాలలో ఉన్న వారికి మరికొంత తక్కువగా అందిస్తున్నట్లు రాజకీయ వర్గాల వినికిడి. మొత్తానికి ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు మరోసారి పల్లెల్లో సంక్రాంతి సందడిని గుర్తు చేస్తున్నాయని చెప్పవచ్చు.

సంక్షేమ ప్రదాతను మళ్లీ గెలిపించాలి



కలికిరి : ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తదితరులు



లక్కిరెడ్డిపల్లె ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి

కలికిరి : సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. మండలంలోని పత్తేగడ పంచాయతీ పరిధిలోని బాలయ్యకుంట వడ్డిపల్లి, పాళెంకురవపల్లి, కొండకాయలవారిపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నల్లారి సోదరుల సొంత గ్రామ పత్తేగడలో ప్రజలు ఎమ్మెల్యే చింతలకు ఘన స్వాగతం పలికారు. బాలయ్యకుంట వడ్డిపల్లిలో తాగునీటి సమస్య తలెత్తడంతో గ్రామస్తుల అభ్యర్థన మేరకు రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్‌రెడ్డి ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయించి తాగునీటి బోరు మంజూరు చేశారు. గ్రామంలో బోరు తవ్వకం సమయంలో స్థానిక టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. దీంతో గ్రామంలోని మహిళలు తమ తాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వాపోయారు. తాగునీటికి అడ్డుపడిన టీడీపీకి ఓటుతో తగిన బుద్ధి చెబుతామని మూకుమ్మడిగా ఎమ్మెల్యేకి తెలిపారు. పాళెం కురవపల్లిలోనూ ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. తనపై చూపిన అభిమానానికి ప్రజల రుణం తీర్చుకుంటానని, ప్రజలకు అందుబాటులో ఉండి ఆదుకుంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈనెల 13న జరుగు ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ రెండు ఓట్లును ఫ్యాను గుర్తుకు వేయాలని కోరి వైఎస్సార్‌సీపీ మ్యానిఫెస్టో కరపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, నాయకులు రమేష్ కుమార్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, ఎస్డీడీ హరి, రత్నశేఖర్‌రెడ్డి, శివాజీ, వెంకటపతి, మల్లికార్జున, వెంకటేష్, లక్ష్మయ్య, హరి, మహేంద్రరెడ్డి, జుబేర్ అహ్మద్, బాబురెడ్డి, కొటాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో..

లక్కిరెడ్డిపల్లె : రాయచోటి మరింత అభివృద్ధి చెందాలంటే రాయచోటి ఎమ్మెల్యేగా గడికోట శ్రీకాంత్‌రెడ్డిని, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె టౌన్, గుండ్లవారిపల్లెల్లో సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ అహల్యా చెంద్రాయుడు, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షాజహాన్, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, బీసీ నాయకుడు విజయభాస్కర్, మైనార్టీ నాయకులు గోరా, సాహెబ్, సాదుల్లా, చాన్ బాషా, బాబ్జాన్, జాహీర్, షమీరా, సాదుల్లా, రవి ఆచారి, ఖాజా, బసయ్య, సెల్వరాజ్, ప్రేమ్, రవి, గంగిరెడ్డి, లక్ష్మీరెడ్డి, సభాపతి నాయుడు, గోపాల్‌లతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, వేయించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటేనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్‌లు ఎర్రంరెడ్డి, రామచంద్రారెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, సిద్దాక నాగిరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ రాజేంద్రనాథ్‌రెడ్డి, శివారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పచ్చిపాల ధర్మారెడ్డి, ఇస్మాయిల్, ఇర్ఫాన్, నవాజ్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

కలకడలో...

కలకడ : మండలంలోని నడిమిచెర్ల పంచాయతీ అగ్రహారంలో ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డిలను గెలిపించాలని చింతల సాయికృష్ణారెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం ఆయన కార్యకర్తలు, అభిమానులతో కలసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ నిత్యం అందుబాటులో ఉండి సేవచేసేవారినే గుర్తుపెట్టుకోవాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కృష్ణారెడ్డి, డాక్టర్ పురుషోత్తంనాయుడు, సర్పంచ్ నల్లమ్మ నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగమోహన్‌రెడ్డి, జశ్వంత్‌రెడ్డి, బాబురెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నాగభూషణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, యల్లయ్య, శివకుమార్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని నడిమిచెర్ల పంచాయతీ కొత్తపల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు షామీర్‌ఖాన్, సైయ్యద్‌బాషా వారి అనుచరులతో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి చింతల సాయికృష్ణారెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మైనార్టీలకు రిజర్వేషన్లు తొలగిస్తున్న బీజేపీతో పొత్తుపెట్టుకుని తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీల విజయం కోసం తమ వంతుకృషి చేస్తామన్నారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమం అందాలంటే మరోమారు జగనన్నను సీఎం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లె సమీపంలో స్థానిక నాయకులు రజనీకాంత్‌రెడ్డితో కలిసి ఉపాధి పనులు చేస్తున్న వారివద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్ ప్రభుత్వం అందజేసిన పథకాలు, అభివృద్ధిని వివరించారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మండలంలోని మూగలమర్రి సర్పంచ్ భాస్కర్ ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని ఆరమడకలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో యోగేంద్రరెడ్డి, వెంకటరెడ్డి, స్వామిరెడ్డి, కుమార్‌రెడ్డి, యల్లారెడ్డి, నాగరాజ, గురునాథ, రవి, మాధవరెడ్డి, రాజ తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును వినియోగించుకోవాలని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు గడికోట జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బయారెడ్డిగారిపల్లెలో ఇంటింటికి వెళ్లి ఈవీఎం నమూనాను చూపిస్తూ ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు వివరించారు. మంగళపల్లె, మంగళపల్లె దళితవాడ, తూపల్లె, బయారెడ్డిపల్లెలో పర్యటించి ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు నాగబసిరెడ్డి, రాజారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చెన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, నాగేంద్రరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



కలకడ : నడిమిచెర్లలో ప్రచారం చేస్తున్న చింతల సాయికృష్ణారెడ్డి



నాగిరెడ్డిపల్లెలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి



వాల్మీకిపురం : ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ భాస్కర్

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి

- కృష్ణా జలాలతో సాగునీటి కష్టాలు తీరుస్తా
- ప్రజలకు ఎంపీ మిథున్‌రెడ్డి వీడియో సందేశం



ఎంపీ మిథున్‌రెడ్డి

బి.కొత్తకోట : గత ఎన్నికల్లో మీరు ఓట్లు వేసి గెలిపించినందుకు తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే భాగ్యం కల్పించారని, మళ్లీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు ప్రజలు ఆశీర్వాదం ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ.మిథున్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఓ వీడియో సందేశం పంపారు. అందులో..ప్రతిపల్లెకు తారురోడ్లు, సీసీరోడ్లు, నీటి సౌకర్యం కల్పించామన్నారు. జరిగిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారు.. ఇప్పటికీ ప్రతి గ్రామంలో పనులు వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. వైఎస్సార్‌జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి తంబళ్లపల్లెకు పైప్‌లైన్ ద్వారా కృష్ణా జలాలను రప్పిస్తామని చెప్పారు. ముదివేడు రిజర్వాయర్‌కు రెండు టీఎంసీల నీటిని తరలిస్తామని, అన్ని చెరువులను నీటిని తరలించి నింపుతామని చెప్పారు. రైతాంగానికి సాగునీటి ఇబ్బంది ఉండదని చెప్పారు. వేల కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టు పుంగనూరు ఉపకాలువ వెడల్పు పనులు జరుగుతాయని చెప్పారు. ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడం కోసం చేపట్టిన వాటర్‌గ్రిడ్ ద్వారా కొత్తగా నీటి ట్యాంకులు నిర్మించి పైప్‌లైన్ ద్వారా ఇంటింటికి మంచినీటిని అందిస్తామన్నారు. మల్లయ్యకొండ ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో ప్రజలు, భక్తులు చూస్తున్నారని అన్నారు. నాడు–నేడు పనులు, ములకలచెరువు–మదనపల్లె జాతీయరహదారి అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నట్టు చెప్పారు. ఇలా ఎన్నో అభివృద్ధి పనులను వేలకోట్లతో చేపట్టడం జరిగిందన్నారు. తంబళ్లపల్లెలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు ఎంపీగా తనకు, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి ఓట్లు వేసి గెలిపించడం వల్లే అభివృద్ధి చేయగలిగామని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన తంబళ్లపల్లె ప్రజలు మరోమారు వైఎస్సార్‌సీపీకి ఓట్లువేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడం ద్వారా మరోసారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు అండగా నిలిచి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

మెషిన్ లర్నింగ్‌తో మధుమేహం అంచనా



ప్రతిభ చాటిన ప్రొఫెసర్లు, విద్యార్థులు

కురబలకోట : మెషిన్ లర్నింగ్‌తో మధుమేహంపై ముందుగా అంచనా వేయవచ్చని అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మెషిన్ లర్నింగ్‌తో మధుమేహంపై అంచనా వేయడంపై తమ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు తమిళనాడులోని మెట్టాలలోని లోయాలా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్సులో ప్రతిభ కనపరిచారన్నారు. దీనిపై పేపర్ ప్రజంటేషన్ ఇచ్చారన్నారు. మధుమేహం వస్తుందో..రాదో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ఉపయోగించి తెలుసుకోవచ్చన్నారు. ఇందుకు అసిస్టెంట్ ప్రొఫెసర్లు శాయిజ్ అహ్మద్, ఉష, కుమార్‌కు ఉత్తమ పేపర్ ప్రజంటేషన్‌కు ఉత్తమ అవార్డు అలభించిందన్నారు. ఆరోగ్య చరిత్ర, జీవనశైలి, తీసుకునే ఆహారం, వ్యాయామం వంటి విభిన్న విషయాలను పరిశీలించడం ద్వారా ముందుగా తెలుసుకోవచ్చన్నారు. అంతేగాకుండా 24 మంది వివిధ పరిశోధనలలతో ప్రతిభ కనపరిచారన్నారు.